సంపుటి: 1 | సంచిక: 273 | పేజీలు: 6 | వెల: 2/- https://yaadharthavaadhi.in మంగళవారం, 02 మే 2023
Circulated in: Hyderabad, Siddipet, Sircilla, Khammam, Karimnagar, Nizamabad, Jangaon, Warangal, Mahaboobnagar, Kurnool, Vijayawada, Rajahmundry, Vizag

## పారిశుద్ధ్య కార్మికులకు
# వేయి రూపాయల పెంపు

- ఆర్టీసీ కార్మికుల జీతాలు పెంచాలని నిర్ణయం
- రాష్ట్రవ్యాప్తంగా 1,06,474 మందికి లబ్ది
- పెరిగిన వేతనాలు తక్షణమే అమల్లోకి
- మే డే సందర్భంగా కేసీఆర్ కానుక



హైదరాబాద్,మే1(యదార్థవాది) పారిశుద్ధ్య కార్మికులకు అంతర్జాతీయ కార్మిక దినోత్సవం మేడే రోజైన సోమవారం ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖరరావు ప్రభుత్వం శుభవార్త చెప్పింది. పారిశుద్ధ్య కార్మికుల వేతనం రూ.వెయ్యి పెంచాలని ప్రభుత్వం నిర్ణయించింది. తక్షణమే వేతనాల పెంపు అమలులోకి రానున్నది. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న 1,06,474 మంది కార్మికులకు లబ్ధి చేకూరనున్నది. జీహెచ్ఎంసీ, జలమండలి, కార్పొరేషన్లు, గ్రామ పంచాయతీల్లో పని చేస్తున్న పారిశుధ్య కార్మికుల వేతనాలు పెరగనున్నాయి. పెరిగిన వేతనాలు తక్షణమే అమల్లోకి వస్తాయని సీఎం తెలిపారు. సఫాయన్న నీకు సలాం అన్న' అనే నినాదంతో పారిశుద్ధ్య కార్మికుల కృషిని, త్యాగాలను తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు నుంచి గుర్తిస్తూ వారి సంక్షేమానికి, అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం నిబద్ధతతో పనిచేస్తున్నదని సీఎం అన్నారు. రాష్ట్రంలో కష్టించి పనిచేసే ప్రతీ ఒక్క కార్మికుని సంక్షేమానికి రాష్ట్రప్రభుత్వం కట్టుబడి ఉందని అన్నారు. త్వరలోనే రాష్ట్రంలోని ఆర్టీసీ కార్మికుల జీతాలు కూడా పెంచాలని నిర్ణయించామని, ఈ మేరకు తగిన చర్యలు తీసుకోవాల్సిందిగా ఆర్థిక శాఖను ఆదేశించినట్లు సీఎం తెలిపారు. తెలంగాణ పల్లెలు, పట్టణాలు గుణాత్మక అభివృద్ధిని సాధించడంలో పారిశుద్ధ్య కార్మికుల శ్రమ గొప్పదన్నారు. జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో మన పల్లెలు, పట్టణాలకు అవార్డులు రావడం వెనుక వీరి కృషి దాగి ఉన్నదని సీఎం తెలిపారు. పల్లెలు, పట్టణాల్లో నాటి, నేటి పరిస్థితులకు ఎంతో స్పష్టమైన తేడా ఉన్నదని సీఎం అన్నారు. కార్మికుల కష్టసుఖాలను తెలుసుకుంటూ, రాష్ట్రప్రభుత్వం స్పందిస్తూ వారి జీతాలను ఎప్పటికప్పుడు పెంచుకుంటూ వారికి అండగా నిలబడిరదని అన్నారు. తద్వారా పారిశుద్ధ్య కార్మికులు అదే కృతజ్ఞత భావంతో మనస్ఫూర్తిగా పని చేస్తూ, రాష్ట్ర అభివృద్ధిలో భాగస్వాములు కావడం పట్ల ఈ సందర్భంగా సీఎం హర్షం వ్యక్తం చేశారు. సీఎం కేసీఆర్ నిర్ణయంపై పారిశుధ్య కార్మికులు హర్షం వ్యక్తం చేస్తూ కృతజ్ఞతలు తెలిపారు.




# 10 లక్షల ఉద్యోగాల భర్తీ

## కర్ణాటకలో బీజేపీ ఎన్నికల హామీ

- బిపిఎల్ కుటుంబాలకు మూడు సిలిండర్లు
- ప్రతి మున్సిపల్ వార్డులో అటల్ ఆహార కేంద్రం
- ఐదేళ్లలో 200 చేపల పెంపకం కేంద్రాలు
- అంతర్జాతీయ ప్రమాణాలతో అతిపెద్ద ఫిల్మ్ సిటీ
- కర్ణాటక అసెంబ్లీకి మే 10న ఎన్నికలు
- జేపీ నడ్డా సమక్షంలో బీజేపీ మేనిఫెస్టో విడుదల

బెంగళూరు,మే1(యదార్థవాది) మే10న జరగనున్న కర్ణాటక ఎన్నికల నేపథ్యంలో అధికార బీజేపీ ఎన్నికల మేనిఫెస్టోను బెంగుళూరులో విడుదల చేసింది. బీజేపీ జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా సమక్షంలో పార్టీ మేనిఫెస్టోను విడుదల చేశారు. మేనిఫెస్టోలో 16 ముఖ్యమైన హామీలను బీజేపీ పొందుపరిచింది. రాష్ట్రంలో యూనిఫాం సివిల్ కోడ్ ను అమలు చేస్తామని ప్రకటించింది. 10 లక్షల ఉద్యోగాలను భర్తీ చేస్తామని హామీ ఇచ్చింది. దారిద్య రేఖకు దిగువన ఉన్న కుటుంబాలకు సంవత్సరానికి మూడు ఉచిత వంట గ్యాస్ సిలిండర్లను అందిస్తామని బీజేపీ తెలిపింది. మైసూర్‌లో అంతర్జాతీయ ప్రమాణాలతో దేశంలోనే అతి పెద్ద పునీత్ రాజ్ కుమార్ ఫిల్మ్ సిటీని ఏర్పాటు చేస్తామని తెలిపింది. విశ్వేశ్వరయ్య విద్యా యోజన కింద ప్రభుత్వ పాఠశాలలను అప్‌గ్రేడ్ చేస్తామని వెల్లడిరచింది. వచ్చే ఐదేళ్లలో 200 చేపల పెంపకం ఉత్పత్తి కేంద్రాల ఏర్పాటు చేస్తామని తన మేనిఫెస్టోలో పొందుపరిచింది. రాష్ట్రవ్యాప్తంగా నాణ్యమైన ఆహారాన్ని అందించడానికి ప్రతి మున్సిపల్ కార్పొరేషన్‌లోని ప్రతి వార్డులో 'అటల్ ఆహార కేంద్రాన్ని' ఏర్పాటు చేస్తామని బీజేపీ హామీ ఇచ్చింది. ఈ కార్యక్రమంలో ముఖ్యమంత్రి బసవరాజ్ బొమ్మై, మాజీ ముఖ్యమంత్రి బీఎస్ యడ్యూరప్ప తదితరులు పాల్గొన్నారు. కాగా 224 మంది సభ్యులున్న కర్ణాటక అసెంబ్లీకి మే 10న ఎన్నికలు జరగనుండగా, మే 13న ఓట్ల లెక్కింపు జరగనుంది. మొత్తం 3,632 మంది అభ్యర్థులు బరిలో ఉండగా, బీజేపీ నుంచి 707 మంది, కాంగ్రెస్ నుంచి 651 మంది, స్వతంత్ర అభ్యర్థులుగా 1,720 మంది అభ్యర్థులు పోటీ చేస్తున్నారు.






## ఎస్సీ సంక్షేమంలో
# ఏపీకి అగ్రస్థానం

- కేంద్ర గణాంకాలతో రుజువైన వాస్తవం
- మంత్రి మేరుగు నాగార్జున వెల్లడి




## సీలింగ్ స్థలాల్లో నిర్మాణాల బాధ్యత రెవెన్యూది

- సాయి ఐశ్వర్య కాలనీలో నిర్మాణాలకు అనుమతులు ఇంటి నెంబర్లు ఇచ్చేది లేదు
- పీర్జాదిగూడ మున్సిపల్ కమిషనర్
- రిజిస్ట్రేషన్ డాక్యుమెంట్లలోని సర్వే నంబర్ మరో స్థలాన్ని సూచిస్తున్న వైనం
- పట్టించుకోని మున్సిపల్ రెవెన్యూ యంత్రాంగం
- సీలింగ్ స్థలంలో రోజుకు పదుల సంఖ్యలో నిర్మాణాలు



## వాళ్లిద్దరినీ
# వదిలేదే లేదు

- సోమేష్ కుమార్, అరవింద్ కుమార్ పాత్రధారులన్న రేవంత్
- ఓఆర్ఆర్ లీజుపై సి ఎస్ అపాయింట్మెంట్ కోరిన కాంగ్రెస్ చీఫ్
- సచివాలయం వెళ్లకుండా అడ్డగింత
- టెలిఫోన్ భవన్ వద్ద ఉద్రిక్తత
- అనుమతి లేదంటూ పోలీసుల వెల్లడి



హైదరాబాద్ మే1 (యదార్థవాది) హైదరాబాద్ టెలిఫోన్ భవన్ వద్ద ఉద్రిక్తత చోటుచేసుకుంది. టీపీసీసీ చీఫ్ రేవంత్ రెడ్డిని పోలీసులు అడ్డుకున్నారు. సెక్రటేరియట్ వెళ్లేందుకు రేవంత్ రెడ్డి ప్రయత్నించగా పోలీసులు ఆయనను అడ్డుకున్నారు. అనుమతి లేదంటూ కాంగ్రెస్ నేత రేవంత్ ను పోలీసులు అడ్డుకోవడంతో కాసేపు ఉద్రిక్తత నెలకొంది. ఓఆర్ఆర్ లీజు విషయంపై రేవంత్ రెడ్డి రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి అపాయింట్

మిగతా 2లో..

## వైసిపి నేతలకు
# బాబు వార్నింగ్

- రజనీకాంత్‌పై నోరు పారేసుకోవడం దౌర్భాగ్యం
- వైసిపి నేతలను అదుపులో పెట్టుకోవాలన్న చంద్రబాబు






## ఉగ్రవాదుల గుప్పిట్లో యాప్‌లు

### నిషేధం విధించిన కేంద్ర ప్రభుత్వం

న్యూఢల్లీ మే1(యదార్థవాది) దేశ భద్రతను దృష్టిలో పెట్టుకొని కేంద్ర ప్రభుత్వం 14 మొబైల్ మెసెంజర్ యాప్‌లను నిషేధించింది. యాప్‌లు తీవ్రవాద కార్యకలాపాలకు వినియోగిస్తున్నారని, ఉగ్రవాదులు ఈ మొబైల్ మెసెంజర్ యాప్‌లను వినియోగిస్తున్నట్లుగా పేర్కొంది. ఈ యాప్‌ల ద్వారా ఉగ్రవాదులకు పాక్ నుంచి

మిగతా 2లో..

## కోరుకున్న వెంటనే
# విడాకులు

### మారిన పరిస్థితుల్లో రాజీ పడటం అసమర్థతగా భావిస్తున్న భార్యా భర్తలు

- విడాకుల చట్టంపై సుప్రీం కీలక తీర్పు
- ఆరు నెలలు వేచిచూసే అవసరం లేదు
- పరస్పర అంగీకరం ఉంటే వెంటను విడిపోవచ్చు
- ఐదుగురు సభ్యుల ధర్మాసనం వెల్లడి
- 142 ప్రకారం ప్రత్యేక అధికారాలతో విడాకుల మంజూరు



ఆలయ కమిటీ నూతన పాలకవర్గానికి హుస్నాబాద్ ఎమ్మెల్యే వొడితల సతీష్ కుమార్ సోమవారం నియామక పత్రాన్ని అందజేశారు. ఆలయ కమిటీ ఛైర్మన్‌గా గందే సంపత్ కుమార్, పాలకవర్గ సభ్యులుగా తాళ్లపెల్లి కిరణ్ కుమార్,బొల్లబత్తిని మహేష్, గుండెకారి మాధవ్, శ్రీమూర్తి శ్రీనివాస్,మంతెన మహేందర్,బోల్లం వెంకటలక్ష్మిలు నియమితులయ్యారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ ఛైర్మన్, పాలకవర్గ సభ్యులు శాసనసభ్యులు వొడితల సతీష్ కుమార్ కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. అలాగే తమ నియామకానికి సహకరించిన ఎంపీపీ కొత్త వినీత శ్రీనివాస్ రెడ్డికి,జడ్పిటిసి గీకురు రవీందర్, సింగిల్ విండో ఛైర్మన్ జంగా వెంకటరమణారెడ్డికి,భారాస రాష్ట్ర నాయకులు కొత్త శ్రీనివాస్ రెడ్డి,భారస మండల అధ్యక్షులు మామిడి అంజయ్యకు,మార్కెట్ కమిటీ వైస్ చైర్ పర్సన్ రామోజీ రజిత కృష్ణమాచారి,ఎంపిటీసీ మెడబోయిన తిరుపతిలకు ధన్యవాదములు తెలిపారు. ఈ కార్యక్రమంలో భారాస ఉపాధ్యక్షులు పెసరి రాజేశం, గ్రామ శాఖ అధ్యక్షులు కొమ్ము కొమురయ్య,వార్డ్ సభ్యులు వంతడుపుల దిలీప్ కుమార్, మాజీ ఎంపిటిసి సభ్యులు కాశబోయిన నరసయ్య, బొజ్జ మల్లేశం, బెజ్జంకి రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

## వైభవంగా శ్రీనివాస కళ్యాణం



**రాజేంద్రనగర్, మే 01 (యదార్థవాది):** రాజేంద్రనగర్ లోని శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయంలో సోమవారం సాయంత్రం శ్రీ శ్రీనివాస కళ్యాణ మహోత్సవ వేడుకలు అంగరంగ వైభవంగా జరిగాయి. ఆలయ పూజారి అనంతాచార్యులు ఆధ్వర్యంలో జరిగిన శ్రీ శ్రీనివాస కళ్యాణ వేడుకలలో బుద్వేల్ కు చెందిన సందీప్ కుమార్ సంతోషి దంపతులు శ్రీనివాస్ సుచేత దంపతులు స్వామీ వారి కల్యాణాన్ని చేయించారు. అనంతరం భజనలు, నామాకీర్తనలు ఆలపించారు. అన్న ప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహించారు. భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ఘనంగా మేడే వేడుకలు



**నర్సింహులపేట, మే 1 (యదార్థవాది)** మండల కేంద్రంలో ఘనంగా మేడే సంబరాలు. మే డే సందర్భంగా నర్సింహులపేట మండల కేంద్రంలో కార్మికులు అందరూ కలిసి మేడే సంబరాలు ఘనంగా జరుపుకున్నారు తీమానులు అనంతరం శ్రీ వెంకటేశ్వర ఆటో యూనియన్ ఆధ్వర్యంలో ఘనంగా మే డే సంబరాలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు ఎండి ఉస్మాన్, ప్రధాన కార్యదర్శి యాదగిరి దయాకర్,వెంకన్న, గునిగంటి మోహన్, మల్లయ్య, పుల్లయ్య ఆటో యూనియన్ సభ్యులు శ్రీనివాస్ వెన్నం రాజు రమేష్ శ్రీకాంత్ రమేష్. అంజద్ భాష. వేణు. ఇతర కార్మికులు పాల్గొన్నారు.

## దుప్పల్లి వాగులో మహిళ మృతి

**మదనాపురం, మే 1 (యదార్థవాది)** వాగునీటిలో పడి మహిళా మృతి చెందిన సంఘటన మండల పరిధిలోని దుప్పల్లి ఊకశెట్టి వాగులో చోటుచేసుకుంది. ఎస్సై మురళి తెలిపిన వివరాల ప్రకారం దుప్పల్లి గ్రామానికి చెందిన గౌడుగు నారమ్మ (45) గ్రామ శివాలయం సమీపంలో పశువులు మేపుతుండగా మధ్యాహ్నం పశువులు నీటికోసం సమీపంలోనీ ఊకశెట్టి వాగు నీటి గుంతలోకి దిగాయని, పశువులను బయటికి పంపించడం కోసం నారమ్మ నీటి గుంతలోకి దిగిందన్నారు. నారమ్మకు ఈత రాక పోవడంతో ప్రమాదవశాత్తు నీటిలో మునిగి పోతుండగా పక్కనే ఉన్న పశువుల కాపరులు చూసి కుటుంబ సభ్యులకు సమాచారం అందించారు. కుటుంబ సభ్యులు అక్కడికి చేరుకొని వెంటనే ఆమెను బయటికి తీసుకువచ్చి చికిత్స నిమిత్తం ఆత్మకూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా, పరీక్షించిన వైద్యులు ఆమె అప్పటికే మృతి చెందిందని తెలిపారన్నారు. భర్త లక్ష్మన్న ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై మురళి వెల్లడించారు.

## ఘనంగా ఎడపల్లి లో 138వ మేడే ఉత్సవాలు.



**ఎడపల్లి, మే 1 (యదార్థవాది)** ఎడపల్లి మండల పరిధిలోని అంబం, పోచారం గ్రామాల్లో జెండా ఎగరవేయడం జరిగింది. మే డే సందర్భంగా ప్రపంచవ్యాప్తంగా కార్మికులు పోరాటం చేసి తమ హక్కులు సాధించుకోవడం జరిగింది. ఈరోజు కార్మికుల కర్షకుల సాధించుకున్న హక్కులను కేంద్ర ప్రభుత్వం తుంగలో తొక్కడం జరుగుతున్నది. ఈరోజు రాష్ట్రంలో రైతులు పండించిన పంటలకు సరైన గిట్టుబాటు ధరలు లేక పెట్టుబడి పెట్టిన రాక అకాల వర్షాలతో ధాన్యం తడిసి ముద్ద అవుతున్నది. రైతులు వడ్లను ప్రభుత్వము తక్షణం కొనుగోలు చేయాలని,తడిసిన ధాన్యాన్ని మొలకెత్తిన ధాన్యాన్ని తరుగు లేకుండా కొనుగోలు చేయాలని అఖిల భారత ప్రగశీల రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి గంగాధర్ గుమ్ముల డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సంఘ సభ్యులు శ్రీపతి మల్లేష్, నారాయణ, రవి, హనుమాన్లు సుదర్శన్,హెూండా లక్ష్మణ్,తదితరులు పాల్గొన్నారు.

చూపిస్తూ రైతులు బోరున విలపించారు. ఆరుగాలం కష్టపడి పండించిన పంట రాళ్ల వానకు దెబ్బతిన్నదని, వరి కోత కోసి కొనుగోలు సెంటర్లలో ఆరబెట్టిన వరి ధాన్యం తడిసి ముద్దయిందని,తడిసిన ధాన్యాన్ని ప్రభుత్వమే కొనుగోలు చేయాలని రైతులు విలపించారు. ఈ సందర్భంగా సుడా చైర్మన్ జీవీ రామకృష్ణారావు మాట్లాడుతూ రైతులు అధైర్యపడవద్దని, రైతుల అండగ ప్రభుత్వం ఉందన్నారు తడిసిన ధాన్యాన్ని కొనుగోలు చేసేలా ఉన్నత అధికారులతో ఆయన మాట్లాడుతానని,రాళ్లవానతో నష్టపోయిన వరి పంటతో పాటు మామిడి తోటలను పంట నష్ట అంచనా వేయాలని సూచించారు. నష్టపోయిన ప్రతి రైతుకు నష్టపరిహారం అందేలా అధికారులు చర్యలు తీసుకోవాలని సూచించారు . ఈ ప్రాంతంలో కౌలు రైతులు ఎక్కువగా ఉన్నందున పట్టాదారులతో మాట్లాడి పట్టాదారు జిరాక్స్ కాపీలను కౌలుదారులకు ఇప్పించాల్సిన బాధ్యత స్థానిక ప్రజాప్రతినిధులు అధికారులు చొరవ చూపాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా



వ్యవసాయ అధికారి శ్రీధర్, జెడ్పిటిసి తాళ్లపల్లి శేఖర్ గౌడ్, తహసిల్దార్ లక్ష్మారెడ్డి సర్పంచ్ ఎనగందుల సుదర్శన్, తుమ్మల అర్చన, కనుకుంట్ల సంగీత, ఎంపీటీసీ గోపు మమత శ్రీనివాస్ రెడ్డి ఉపసర్పంచ్ల ఫోరమ్ మండల అధ్యక్షుడు రేమిడి శ్రీనివాస్ రెడ్డి,పాక్స్ వైస్ చైర్మన్ ఎద్ల సతీష్ రెడ్డి వ్యవసాయ అధికారి శ్రీనివాస్ రెడ్డి, సీఈఓ రవీందర్,నాయకులు ముద్దసాని శ్రీనివాస్ రెడ్డి, కొట్టె రఘు, దండ బోయిన శేఖర్, రాజేందర్, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# భరోసా సభను విజయవంతం చేయాలి

### బిఎస్పీ గ్రామ అధ్యక్షులు కొమిరి యాకయ్య

**మహబూబాబాద్, మే 1 (యదార్థవాది):** బహుజన్ సమాజ్ పార్టీ ఆధ్వర్యంలో మే 7వ తేదీన హైదరాబాద్ లోని సరూర్ నగర్ స్టేడియంలో నిర్వహించే భరోసా సభను జయప్రదం చేయాలని బి ఎస్ పి పార్టీ గ్రామ అధ్యక్షులు కొమిరి యాకయ్య పిలుపునిచ్చారు. సోమవారం నరసింహుల పేట మండల కేంద్రంలో బీఎస్పీ మండల కమిటీ ఆధ్వర్యంలో బహిరంగ సభ పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బహిరంగ సభ బహుజన్ సమాజ్ పార్టీ డాక్టర్ ఆర్ ఎస్ ప్రవీణ్ కుమార్ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు ఆధ్వర్యంలో ముఖ్య అతిథిగా బీఎస్పీ జాతీయ అధ్యక్షురాలు మాయావతి హాజరవుతున్నారని అన్నారు. కావున బీసీ ఎస్సీ ఎస్టీ,మైనారిటీ,ప్రజాలైన శ్రామికులు, విద్యార్థులు, మేధావులు,యువత ఈ సభకు హాజరు కావాలని ఎన్నో ఏళ్ళుగా జరుగుతున్న ఈ రాజకీయ,ఆర్థిక దోపిడీకి,ప్రధాన సమస్య రాజకీయాలే,ఇంతటి ప్రాధన్యత ఉన్న రాజకీయాల్లో అన్ని వర్గాల ప్రజల ప్రాతినిధ్యం జనాభా దామాషా ప్రకారం అధికార విభజన జరగాలని



భారతదేశంలో పోరాటం చేస్తున్న ఏకైక పార్టీ బహుజన్ సమాజ్ పార్టీ అని అన్నారు. మన తెలంగాణ లో డాక్టర్ ప్రవీణ్ కుమార్ , ఆధ్వర్యంలో జరిగే ఈ ఆధిపత్య వర్గాల రాజకీయాల నుండి విముక్తి కోసం ఓటు చైతన్యం ఓటు ప్రాధాన్యత తెలుసుకోడానికి అయిన ప్రజలు తప్పక ఈ సభకు,తరలి రావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఉప అధ్యక్షుడు దూరు ఉపేందర్ ప్రధాన కార్యదర్శి కొమిరె ఉపేందర్ దురు పరశురాములు స్థానిక బీఎస్పీ నాయకులు. కొమిరె మహేష్ మధు ఉపేందర్ యాకయ్య, మంగమ్మ, తదితరులు పాల్గొన్నారు.

# ఐక్య ఉద్యమాలతోనే కార్మిక సంక్షేమం

### జిల్లా బీఎస్పీ అధ్యక్షులు ఐనాల పరశురాములు

**మరిపెడ, మే 1 (యదార్థవాది):** ఐక్య ఉద్యమాల తోనే కార్మిక రంగా హక్కులను సాధించి తమ సమస్యలను పరిష్కరించుకుంటామని బిఎస్పీ కార్మిక విభాగం మహబూబాబాద్ జిల్లా అధ్యక్షులు ఐనాల పరశురాములు పిలుపునిచ్చారు. సోమవారం మహబూబాబాద్ జిల్లా డోర్నకల్ అసెంబ్లీ మరిపెడ మున్సిపాలిటీ కేంద్రంలో మేడే వేడుకలను భవన నిర్మాణ కార్మిక సంఘం అధ్యక్షులు ఏడెల్లి లింగన్న అధ్యక్షతన ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఐనాల పరశురాములు మాట్లాడుతు ప్రపంచ కార్మికులు ఐకమత్యంగా ఎనిమిది గంటల పనివిధానం కోసం ఉద్యమించి సాధించుకున్నారని కాని భారతదేశంలో కార్మికులందరికి వేతనంతొ కూడిన ఆదివారం సెలవు, మహిళలకు ప్రసూతి సెలవులను, కార్మిక సంక్షేమ నిధి తదితర హక్కులను తను రాజ్యాంగం ద్వారా కార్మికులకు కల్పించారని అన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కార్మిక హక్కులను కాలరాసేందుకు ప్రయత్నిస్తూ కార్మిక చట్టాలను క్రమ, క్రమంగా నిర్వీర్యం చేస్తున్నాయని దాని ఫలితంగా కార్మికుల సమస్యలు పరిష్కారానికి సమ్మె చేసే హక్కునే కోల్పోయే ప్రమాదంలొ నేడు కార్మికరంగం పడిందని అన్నారు. పదే పదే రాజ్యాధికారం కోసం కార్మికులకు ఇచ్చిన హామీలను సక్రమంగా అమలు చేయకుండా కేంద్రంలొ, రాష్ట్రంలొ అధికారంలో ఉన్న పార్టీలు కొత్తగా మిమ్ములను మేము ఉద్దరిస్తామని రెండు నాలుకల విధానాన్ని అవలంభిస్తూ తిరిగి మోసం చేయడానికి సిద్ధం అవుతున్నాయని



అన్నారు. నిరంతరం కార్మికుల సమస్యల పరిష్కారం కోసం, కార్మికుల హక్కుల సాధన కోసం బిఎస్పీ కార్మిక విభాగం ముందుంటుందని అన్నారు. ఈకార్యక్రమంలో మున్సిపాలిటీ వైస్ చైర్మన్ ముదిరెడ్డి బుచ్చిరెడ్డి, కౌన్సిలర్లు ఏడెల్లి పరశురాములు,బాధవత్ హతిరం, బయ్యా బిక్షపతి, బిఆరెస్ నాయకులు మాజీ ఎంపిటిసి గంధసిరి అంబరీష్, మాజీ ఒడిఎమ్మెస్ చైర్మన్ కుడితి మహేందర్ రెడ్డి,నాయకులు ఏడెల్లి ఉప్పలయ్య, రవి, భాషిపంగు వీరబాబు, బోడ రమేష్ మండలంలోని వివిధ గ్రామాలు, కేంద్రాల్లో జరిగిన మేడే ఉత్సవాల్లో బిఎస్పీ కార్మిక విభాగం మండల అధ్యక్షులు ఏడెల్లి అఖిల్,బహుజన ఉద్యమ నాయకులు జినక కృష్ణమూర్తి, కార్మిక సంఘాల నాయకులు భాషిపంగు నాగయ్య, బండ వీరన్న, దేవరశెట్టి వెంకన్న, కృష్ణమూర్తి, నరేష్ తదితర కార్మికులు, తదితరులు పాల్గొన్నారు.

# మేడే స్ఫూర్తితో.. ఐక్య ఉద్య మాలకు సిద్ధం కావాలి

### సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు బండ శ్రీశైలం

**మునుగోడు, మే 1 (యదార్థవాది):** ఎనిమిది గంటల పని విధానం కార్మికుల హక్కుల కోసం ప్రాణాలర్పించిన మేడే అమరవీరుల స్ఫూర్తితో కార్మిక వర్గం ఉద్యమాలకు సిద్ధం కావాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బండ శ్రీశైలం అన్నారు. మేడే దినోత్సవం పురస్కరించుకొని చండూరు మండల కేంద్రంలో సిపిఎం జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జరిగిన సభలో ఆయన మాట్లాడుతూ ఏ చట్టాలు లేని రోజుల్లో కార్మిక వర్గం పోరాడి ఎనిమిది గంటల పని విధానం కొన్ని చట్టబద్ధ సౌకర్యాలు సాధించుకుందని ఇప్పుడు కేంద్ర ప్రభుత్వం ఉన్న చట్టాలు మార్చి కార్మిక హక్కులు కాలరాయాలను చూస్తుందని ఈ విధానాలకు వ్యతిరేకంగా కార్మిక వర్గం తిరగబడాలని పిలుపునిచ్చారు. ఒకపక్క నిత్యవసర వస్తువుల ధరలు విపరీతంగా పెరుగుతుంటే కార్మికుల నిజ వేతనాలు మాత్రం రోజురోజుకు తగ్గుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. బిజెపి ప్రభుత్వం భరితకించి ప్రభుత్వ రంగ సంస్థల ప్రవేటీకరించడం ప్రజల మధ్య మతం పేరుతో భావిద్వేగాలను రెచ్చగొట్టి రాజకీయ లబ్ది పొందుతుందని ఈ విషయాల పట్ల కార్మిక వర్గం జాగ్రత్త



వివరించాలని కోరారు. అనంతరం చండూరు మండల కేంద్రంలో వివిధ కార్మిక సంఘాల జెండాలను వివిధ కార్మిక సంఘం నాయకులు జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి మోగుదాల వెంకటేశం, సిపిఎం మండల సహాయ కార్యదర్శి జెర్రిపోతుల ధనుంజయ గౌడ్, హమాలి వర్కర్స్ యూనియన్ ఉపాధ్యక్షులు చిన్న వెంకన్న, మున్సిపల్ వర్కర్స్ యూనియన్ కార్యదర్శి, సైదులు, మున్సిపల్ వర్కర్స్ యూనియన్ ఉపాధ్యక్షులులింగస్వామి, విఓఏల మండల అధ్యక్షులుపడసబోయిన యాదగిరి,కార్యదర్శిహేల్యా, వివిధ కార్మిక సంఘం నాయకులు మిట్టపల్లి అరుణ, మాధగోని అరుణ, సుగుణ, నాగరాజు, లింగస్వామితదితరులు పాల్గొన్నారు.

# సమస్యల పరిష్కారమే ధ్యేయం.. జిల్లా కలెక్టర్ జి.రవి నాయక్

**మహబూబ్ నగర్, మే 1 (యదార్థవాది)** ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా సోమవారం అయన సమీకృత జిల్లా అధికారుల కార్యాలయ భవన సముదాయంలోని సమావేశ మందిరంలో ప్రజల వద్ద నుండి ఫిర్యాదులను స్వీకరించారు. ఇటీవల అకాల వర్షాలు కురుస్తున్నందున పట్టణాలు, గ్రామాలలో రోడ్లపై నీరు నిల్వ ఉండకుండా చూసుకోవాలని, శానిటేషన్ పై దృష్టి సారించాలని మున్సిపల్ కమిషనర్లు,పంచాయతీ కార్యదర్శులను ఆదేశించారు. వివిధ సమస్యల పరిష్కారం నిమిత్తం ప్రజలు సమర్పించే దరఖాస్తులపై అధికారులు ఎక్కువ దృష్టి కేంద్రీకరించాలని, ఎప్పటి ఫిర్యాదులు అప్పుడే పరిష్కరిస్తే బాగుంటుందని సూచించారు. వారి పరిధిలో పరిష్కారం ఫిర్యాదులు అప్పుడే పరిష్కరించాలని, ఉన్నతాధికారుల దృష్టికి తీసుకు వెళ్లేవాటిని జాప్యం చేయకుండా తక్షణమే నివేదించి వాటిని సైతం పరిష్కరించాలని తెలిపారు. ఆయా ఫిర్యాదుల పరిష్కారంలో భాగంగా ఫిర్యాదుదారుల సమస్య పరిష్కారం అయ్యేవరకు సంబంధిత శాఖల అధికారులు పర్యవేక్షణ



చేయాలని అన్నారు. ఈ సోమవారం సైతం ఎప్పటిలాగే భూములకు సంబంధించిన ఫిర్యాదులు, వ్యక్తిగత ఫిర్యాదులు ,ఉద్యోగ, ఉపాధి అంశాలకు సంబంధించిన ఫిర్యాదులు ఎక్కువగా వచ్చాయి. రెవెన్యూ అదనపు కలెక్టర్ కె.సీతారామారావు, జడ్పీ సీఈవో జ్యోతి ,స్పెషల్ కలెక్టర్ పద్మశ్రీ, డిఆర్డిఓ యాదయ్య, ఆర్డిఓ అనిల్ కుమార్ తో పాటు, జిల్లా అధికారులు ప్రజల వద్ద నుండి ఫిర్యాదులను స్వీకరించారు.

**అబ్దుల్లాపూర్ మెట్, మే 1 (యదార్థవాది):** ముఖ్యమంత్రి సహాయనిధి పేదలకు ఆపత్కాలం లో అండగా నిలుస్తుందని బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు మంచి రెడ్డి ప్రశాంత్ కుమార్ రెడ్డి అన్నారు. ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్ రెడ్డి సహకారంతో పెద్దఅంబర్పేట్ మున్సిపాలిటీ పరిధిలోని తట్టిఅన్నారంకు చెందిన ఆర్. కవిత కు 60వేలు, ఎస్. మునీందర్ రెడ్డికి 48 వేలు ముఖ్యమంత్రి సహాయనిధి నుండి మంజూరైన చెక్కులను సోమవారం ప్రశాంత్ రెడ్డి (బంటి) లబ్ధిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా ప్రశాంత్ రెడ్డి మాట్లాడుతూ సీఎం రిలీఫ్ ఫండ్ పేదలకు ఆపత్కాలంలో అండగా నిలుస్తుందని సీఎం కేసీఆర్ పేదలకు నిలువెత్తు ధైర్యం అని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపాలిటీ అధ్యక్షుడు, కౌన్సిలర్ సిద్ధంకి కృష్ణా రెడ్డి, నాయకులు ప్రభాకర్ రెడ్డి, విజయ్ భాస్కర్ రెడ్డి, గోపాల్ గౌడ్, బ్రహ్మానంద్ రెడ్డి, జోర్క రాము, వెంకటేష్ గౌడ్, బీవైఎఫ్ సభ్యులు సుమన్ రెడ్డి, పవన్ కుమార్, శివ, ముకేశ్ తదితరులు పాల్గొన్నారు.

## అంకిరెడ్డిపల్లిలో.. పూర్వ విద్యార్థుల సమ్మేళనం



**కొలిమిగుండ్ల, మే 1 (యదార్థవాది):** కొలిమిగుండ్ల మండలంలోని బందార్లపల్లి క్రాస్ లో ఉన్న అంకిరెడ్డిపల్లి జిల్లా పరిషత్ హై స్కూల్లో 2003 2004 సంవత్సరం పూర్వ విద్యార్థులు ఆత్మీయ సమావేశాన్ని సోమవారం నాడు నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా ఆనాడు విద్యార్థులకు విద్యాబోధన అందించిన ఉపాధ్యాయులను విద్యార్థులు ఘనంగా ఆహ్వానించారు. విద్యార్థుల ఆత్మీయ సమావేశంలో 45 మంది విద్యార్థులు, 16 మంది ఉపాధ్యాయులు ఈ సమావేశానికి హాజరయ్యారని ఆత్మీయ సమావేశంలో విద్యార్థులు తెలిపారు. ఆనాడు ఉన్న విద్యార్థులు ఇప్పుడు ప్రభుత్వ ప్రైవేటు రంగాలలో ఉద్యోగరీత్యా విధులు నిర్వహిస్తున్నారని అప్పటి జ్ఞాపకాలు తెలియజేసుకోవడం ఎంతో ఆనందకరంగా ఉందని విద్యార్థులు అన్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు సురపురెడ్డి విశ్వనాథరెడ్డి, శివరామిరెడ్డి, గంగాధర్, వడ్డే కేశవ, మధు ఇంకా విద్యార్థులు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## అక్రమ నిర్మాణం.. ఆపాలని అఖిలపక్షం ధర్నా

**పెబ్బేరు, మే 1 (యదార్థవాది):** పెబ్బేరు మున్సిపాలిటీలోని కిష్టారెడ్డిపేట, చెలిమిల్ల శివారులోని దేవుడి భూమిలో ఇంటి నిర్మాణం చేపట్టగా,ఎండోమెంట్ ఆఫీసర్లు ఆదివారం అడ్డుకున్నారు. కిష్టారెడ్డిపేట వేణుగోపాలస్వామి ఆలయానికి సంబంధించి సర్వే నంబర్ 337లో 2.26 ఎకరాల భూమి ఉంది. కొల్లాపూర్ వెళ్లే రోడ్డులో ఉండడంతో గ్రామానికి చెందిన నేష రాములు గతంలో అక్కడ ప్లాటు కొన్నాడు. ప్రభుత్వం నిర్ణయించిన ఎల్ఆర్ఎస్ సైతం కట్టడంతో మున్సిపాలిటీ అధికారులు ఇంటి నిర్మాణానికి పర్మిషన్ ఇచ్చారు. నిర్మాణ పనులు ప్రారంభించగా, విషయం తెలుసుకున్న ఎండోమెంట్ ఆఫీసర్లు మధు, వినయ్ అక్కడికి వెళ్లి ఇది దేవుడి భూమి అని,నిర్మాణం చేపట్టవద్దని చెప్పారు. ఇట్టి నిర్మాణాన్ని ఆపాలని అఖిలపక్షం ఆధ్వర్యంలో కొల్లాపూర్ చౌరస్తాలో సోమవారం ధర్నా నిర్వహించారు. కార్యక్రమంలో అఖిలపక్ష నాయకులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## కార్మిక చట్టాలను కాపాడుకుందాం

### సీపీఐ నాయకులు ఆందోజు రవీంద్రా చారీ

**అబ్దుల్లాపూర్ మెట్, మే 1(యదార్థవాది)** కార్మిక చట్టాలను కాపాడుకుందాం అని సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అందోజు రవీంద్ర చారి అన్నారు. మేడే ఉత్సవాలలో భాగంగా ఏఐటీయూసీ అబ్దుల్లాపూర్ మెట్ అజ్మీర హరి సింగ్ నాయక్, దాసరి ప్రసాద్ ఆధ్వర్యంలో వివిధ గ్రామాలలో జెండాను ఎగురవేసే కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర



కార్యవర్గ సభ్యులు అందరూ రవీంద్ర చారి, సిపిఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు ముత్యాల యాదిరెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎందరో అమరుల త్యాగాల ఫలితంగా రక్తపు మడుగులో తడిసి చికాకో నగరం పురవీధుల్లో పుట్టిన ఎర్రజెండ కార్మికుల ఐక్యత విజయోత్సవ దినమే ఈ మేడే దినంగా ప్రపంచమంతా అన్నివర్గాల కార్మిక లోకం ఉత్సవాలు జరుపుకుంటున్నారని అన్నారు. ఈ సందర్భంగా అబ్దుల్లాపూర్ మెట్టు మండల పరిధిలో టిఆర్ఎస్ పార్టీకి చెందిన అనుబంధ కార్మిక సంఘాలకు చెందిన వాళ్ళు సుమారుగా 35 మంది ఏఐటీయూసీలో చేరినట్టు తెలిపారు. పార్టీలో చేరినవారికి కండువాలు వేసి స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో వర్కింగ్ ప్రెసిడెంట్ కేతరాజు నరసింహ, పెద్ద అంబర్ పేట్ మున్సిపాలిటీ కౌన్సిలర్ పబ్బతి లక్ష్మణ్,కార్యవర్గ సభ్యులు రాములు, దాసరి నారాయణ, బాలస్వామి, సామరాజు, ఖాసీం, ఈశ్వరయ్య, రాము, మధు, నన్నే సాబ్, వెంకటయ్య, వెంకటేష్, గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

## నూతన వంతెనకు.. సర్పంచ్ భూమి పూజ



**ముస్తాబాద్, మే 1 (యదార్థవాది)** రాజన్న సిరిసిల్ల జిల్లా ముస్తాబాద్ మండలం మోహినికుంట గ్రామం నుండి వెంకట్రావుపల్లెకు వెళ్లే ప్రధాన రహదారిలో నరసింహస్వామి గుట్ట దగ్గర నూతన వంతెన నిర్మాణానికి గ్రామ సర్పంచ్ కల్వకుంట్ల వనజ గోపాల్ రావు చేతుల మీదుగా భూమి పూజ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ గుండం నర్సయ్య, ఎంపీపీ శరత్ రావు, రైతు బంధు అధ్యక్షుడు కల్వకుంట్ల గోపాల్ రావు, సెస్ డైరెక్టర్ అంజిరెడ్డి, బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు సురేందర్ రావు,ఉపాధ్యక్షుడు శ్రీనివాస్ రావు, కల్వకుంట్ల సందీప్ రావు,డిఈ సుదర్శన్, ఏఈలు,గ్రామస్తులు కల్వకుంట్ల వెంకటేశ్వర్ రావు,పార్టీ గ్రామశాఖ అధ్యక్షుడు సతీష్, కరోబార్ వేణుగోపాల్ రావు,రాజేశం,దేవయ్య, వెంకన్నగౌడ్,కాంట్రాక్టర్, గ్రామస్తులు,నాయకులు తదితరులు పాల్గొన్నారు.



**విశాఖపట్నం, మే 1 (యదార్థవాది)** జిల్లాలో రాష్ట్ర ముఖ్య మంత్రి పర్యటనను విజయవంతం గావించాలని జిల్లా కలెక్టరు జిల్లా అధికారులకు సూచించారు. కలెక్టరు మల్లిఖార్జున్, జాయింట్ కలెక్టర్ కె.ఎస్.విశ్వనాధన్ జీవిఎంసి కమిషనర్ సిఎం సాయి కాంత్ వర్మ లతో కలిసి జిల్లా అధి కారులతో ఈ నెల మూడవ తేదీన ముఖ్యమంత్రి పర్యటన ఏర్పాట్లపై కలెక్టరేట్‌లో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భముగా కలెక్టరు మాట్లాడుతూ హిల్ నెం 4 పై శంఖుస్థాపన కార్యక్రమానికి అవసరమైన ఏర్పాట్లు గావించాలని విఎం ఆర్డిఎ అధికారులను ఆదేశించారు. శంఖు స్థాపన ఫలకాన్ని సిద్ధం గావించాలని ఎల్ఇడిస్క్రీన్, ఇంటర్నెట్ ఏర్పాట్లను తక్షణమే గావించాలని, ఎన్ఐసి అధికారు లను ఆదేశించారు. కార్యక్రమానికి హాజరవుతున్న ప్రజాప్రతినిధులకుఅధికారులకు సిట్టింగ్ ప్రజెంటేషన్ ఏర్పాట్లు గావించాలన్నారు. విధ్యుత్తు అంతరాయం లేకుండా అవసరమైన జనరేటర్లు ఏర్పాటు చేయాలన్నారు. వాహనాలకు పార్కింగ్ ఏరియాను సిద్ధం చేయాలన్నారు. హెలిప్యాడ్ వద్ద నిబంధనల ప్రకారం అవసరమైన ఏర్పాట్లు నిర్వహించా లన్నారు. అంబులెన్స్ ను అసరమైన వైద్యులు సిబ్బందిని ఏర్పాటు గావించాలని వైద్యాధికారులను ఆదేశించారు. ముఖ్యమంత్రి పర్యటనకు అవసరమైన వాహనాలను సిద్ధం చేయాలని రవాణా శాఖ అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో జిల్లా రెవెన్యూ అధికారి శ్రీనివా సమూర్తి, ఆర్‌డిఓహూసేన్ సాహేబ్ విఎంఆర్డిఎ జిల్లా వైద్యాధికారి రవాణా శాఖ అధికారులు ఎపిఇపిడిసిఎల్ ఇంజనీర్లు, ఎస్ఇ ఆర్ అండ్ బి తదితరులు హాజరయ్యారు.

## బీహార్ లో.. ఎఐఎఫ్ ఇఒ విద్యా కౌన్సిల్ సమావేశం

**ఎఐఎఫ్ ఇఒ ఉపాధ్యక్షులుగా టిఆర్ టిఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు అశోక్ కుమార్**




**హైదరాబాద్, మే 1 (యదార్థవాది)** ఏప్రిల్ 29 నుండి మే ఒకటి వరకు మూడు రోజులపాటు బీహార్ రాష్ట్రంలోని బుద్ధ గయలో జరిగిన అల్ ఇండియా ఫెడరేషన్ ఆఫ్ ఎడ్యుకేషన్ అసోసియేషన్ జాతీయ (ఎఐఎఫ్ఇఎ) 66వ విద్యా కౌన్సిల్ సమావేశం నిర్వహించడం జరిగినది. ఈ సమావేశంలో జాతీయ కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఈ నూతన కార్యవర్గంలోకి తెలంగాణ రాష్ట్రంలో ఎఐఎఫ్ ఇఎ అనుబంధ సంఘంగా పనిచేస్తున్న తెలంగాణ రాష్ట్ర టీచర్స్ ఫెడరేషన్ (టిఆర్ టిఎఫ్) టిఆర్టిఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు కావలి అశోక్ కుమార్ జాతీయ ఉపాధ్యక్షులుగా, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కటకం రమేష్ ను జాతీయ కార్యదర్శిగా ఎన్నుకోవడం జరిగింది. జాతీయ కార్యవర్గ సభ్యులుగా తెలంగాణ రాష్ట్రానికే చెందిన ఎ.కిరణ్ జ్యోతి(మేడ్చల్) స్వర్ణసమత(నిజామాబాద్)లను ఎంపికయ్యారు. ఈ సందర్భంగా జాతీయ ఉపాధ్యక్షులుగా ఎన్నికైన కావలి అశోక్ కుమార్ మాట్లాడుతూ తమపై నమ్మకముంచి జాతీయ కార్యవర్గంలో చోటు కల్పించినందుకు ఎఐఎఫ్ఇఎ జాతీయ నాయకత్వానికి ధన్యవాదములు తెలిపారు. భవిష్యత్ లో ఉపాధ్యాయ హక్కుల కోసం జాతీయ స్థాయిలో టిఆర్టిఎఫ్ తరుపున ఉద్యమిస్తామని ఆయన వెల్లడించారు.

## గుండెపోటుతో సర్పంచ్ మృతి

**నివాళులు అర్పించిన పామర్రు శాసనసభ్యులు అనిల్ కుమార్**



**పామర్రు, మే 1 (యదార్థవాది)** పామర్రు మండలంలోని కొండిపర్రు గ్రామ సర్పంచ్ మట్టా వినయ్ కుమార్ గుండెపోటుతో మృతి చెందారు. వారి పార్థివ దేహాన్ని సందర్శించి పూలమాలలు వేసి నివాళులు అర్పించి తదుపరి వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపిన పామర్రు నియోజకవర్గ శాసనసభ్యులు కైలే అనిల్ కుమార్.

## కొనుగోలు కేంద్రాలలో.. తడిసి ముద్దయిన ధాన్యం



**దేవరుప్పుల, మే 1 (యదార్థవాది)** దేవరుప్పుల మండలం అకాలంగా ఈదురుగాలులతో కూడిన వర్షాలు రైతులను ఆగమాగం చేస్తున్నాయి. కొనుగోలు కేంద్రాలలో పోసిన కళ్ళాలలోని వరిధాన్యాన్ని వర్షానికి తడవకుండా రైతులు ఏర్పాట్లు చేసినా ఓ పక్క సరైన సమయానికి ధాన్యాన్ని కొనక,మరో పక్క తాలు పేరుతో కోతలు పెట్టి రైతులు ఇబ్బందులకు గురవుతుండగా ఎప్పుడు ఎండ వస్తుందో,ఎప్పుడు వాన వస్తుందో తెలియక రైతులు అయోమయంలో పడుతున్నారు.అయితే వర్షాలకు ధాన్యం తడవకుండా పాలిథిన్ కవర్లతో కప్పుతూ పూర్తి జాగ్రత్తలు తీసుకున్నా బిక్కు బిక్కుమంటూ కొనుగోలు కేంద్రాలలో పోసిన ధాన్యం పోయేంతవరకు కళ్లు కాయలు కాసేల చూడాల్సిందే. అందులో భాగంగానే దేవరుప్పుల మండలంలోని ఆయా గ్రామాలలో ఈదురు గాలులతో, ఉరుములతో వర్షం ఒక్కసారే కురిసి రహదారులన్నీ జలమయమయ్యాయి. కొనుగోలు కేంద్రాలలో పోసిన రాశుల మధ్యలోంచి వరదలు పారాయి. కొన్ని చోట్ల ధాన్యం వరదలకు కొట్టుకు పోతుండగా కాపాడుకునేందుకు రైతులు ఇక్కట్లు పడుతున్నారు. ఏది ఏమయిన అకాలంగా కురిసే వర్షానికి వరిధాన్యం తడవకుండా ప్రభుత్వం కొనుగోలు కేంద్రాలలో ధాన్యాన్ని వీలైనంత తొందరగా కొనుగోలు చేయాలని రైతులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

వెంకటేష్ ముఖ్య అతిథిగాపాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సభను ఉద్దేశించి మాట్లాడుతూ కార్మికులకు మేడే సందర్భంగా శుభాకాంక్షలు తెలిపారు. మే డే కార్మికుల ఐక్యతా శక్తికి నిదర్శనం అని, మనం సంఘటితంగా ఉంటే ఏదైనా సాధించవచ్చని నిరూపించిన ఉద్యమం అని తెలిపారు. తెలంగాణ ఆవిర్భావానికి కార్మికుల, కర్షకుల శ్రమ జీవుల సహకారమే మూలంగా నిలిచిందని, సీఎం కేసీఆర్ కార్మికుల పక్షపాతిగా నిలిచి వారికి అండగా ఉన్నారని ఎమ్మెల్యే తెలిపారు. అందుకే గతంలో



ఎన్నడూ లేని విధంగా గత 9 సంవత్సరాల్లో కార్మికులకు జీతాలు బాగా పెంచారని, వారి హక్కులను కాపాడుతున్నారని అన్నారు. డాక్టర్ బీఆర్ అంబేద్కర్ రాష్ట్ర నూతన సచివాలయం ప్రారంభోత్సవం సందర్భంగా

### మే డే స్ఫూర్తితో పోరాడుదాం..

# ఏపీ ఆర్ సి ఎస్ రాష్ట్ర కార్యదర్శి కర్నాకుల

**జగ్గంపేట, మే 1 (యదార్థవాది)** మే డే పోరాట స్ఫూర్తిని ఎత్తిపడుతూ ఆంధ్రప్రదేశ్ రైతు కూలీ సంఘం ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో జగ్గంపేట శివారు రంగవల్లి నగర్‌లో రైతు కూలీ సంఘం జెండాను రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కర్ణాకుల వీరాంజనేయులు ఆవిష్కరించారు, అనంతరం చికాగో అమరవీరులకు నివాళులు అర్పించారు. ఎర్రజండాలు చేతపట్టి ప్రధాన వీధులలో ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా ఏపీఆర్‌సిఎస్ రాష్ట్ర కార్యదర్శి వీరాంజనేయులు మాట్లాడుతూ ఎనిమిది గంటల పని విధానం కోసం ఆనాడు చికాగో అమరుల త్యాగం ఎనలేనిదని కొనియాడారు. నేడు కార్మిక చట్టాలను, ప్రజా హక్కులను కాలరాస్తూ మోడీ ప్రభుత్వం ప్రజలపై ఉక్కు పాదం మోపుతుందని విమర్శించారు. పెరుగుతున్న ధరలు తగ్గుతున్న జీవన ప్రమాణాలతో నూటికి 90 శాతం గా ఉన్న అసంఘటిత రంగ కార్మికులకు కనీస వేతనాలు అమలు కావట్లేదన్నారు. వ్యవసాయ అనుబంధ పరిశ్రమలతో ప్రజలకు ఉపాధి కల్పించాల్సిన పాలకులు నడుమంత్రపు యాంత్రికరణతో, ఉపాధి హామీ పథకం కుదింపుతో ఉన్న ఉపాధిని హరిస్తున్నారన్నారు. పని గంటలు పెంచుతూ జీతాలు, కూలి రేటు తగ్గిస్తూ వలస కార్మికులతో చిన్నాచితగా పరిశ్రమలకే కాకుండా గ్రామాలన్నీ నింపేస్తున్నారన్నారు. వలస కార్మిక చట్టాలను కాలరాసి, లేబర్ కాంట్రాక్టర్లకు వారి శ్రమను దోచుపెడుతున్నారని అన్నారు.



ఇటువంటి తరుణంలో మే డే పోరాట స్ఫూర్తితో కార్మికులు,కర్షకులు తమ హక్కుల కోసం పోరాడాలని పిలుపునిచ్చారు.వలసలతో ఖాళీ అవుతున్న గ్రామాల్లో వ్యవసాయ ఆధారిత పరిశ్రమలు స్థాపించి ఉపాధి అవకాశాలు కల్పించాలని, ఉపాధి హామీ పథకం పని దినాలు పెంచి, కనీస వేతనం రోజు కూలీ 500 రూపాయలు ఇచ్చి గ్రామాల్లో వలసలు అరికట్టాలని, కౌలు రైతులకు గుర్తింపు కార్డులు మంజూరు చేసి, ఆదుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏపీ ఆర్ సి ఎస్ ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా కార్యదర్శి బి.రమేష్, సహాయ కార్యదర్శి కే సతీష్, డాన్ శీను, సురేష్, దుర్గ తదితరులు నాయకత్వం వహించారు.

# బజారున పడుతున్న కార్మికుల కుటుంబాలు

**రాష్ట్ర టిడిపి ఉపాధ్యక్షులు జ్యోతుల నెహ్రూ**

**జగ్గంపేట, మే 1 (యదార్థవాది)** రావులమ్మ నగర్ లో గల తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో రాష్ట్ర తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షులు జ్యోతుల నెహ్రూ విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ కష్టజీవుల దినోత్సవం మేడే సందర్భంగా కార్మిక సోదరులందరికీ శుభాకాంక్షలు తెలియజేస్తూ, జగన్ అవినీతి నేర రాక్షస పరిపాలనలో కార్మికుల జీవితాలు అస్తవ్యస్తంగా మారని ఈ నాలుగు సంవత్సరాల కాలంలో భవన నిర్మాణ కార్మికులు ఉపాధి కార్మికులు వివిధ పరిశ్రమలలో పనిచేసే కార్మికులు చాలా కష్టాలు అనుభవించారని ముఖ్యంగా ఇసుక కొరత వలన భవన నిర్మాణ పనిముట్లు రేట్లు విపరీతంగా పెరగడంతో భవన నిర్మాణ రంగం కుదేలు అయిందని అన్నారు. ఏవన్ ముద్దాయిగా ఉన్న జగన్ రెడ్డి పరిపాలనలో భూమాఫియా వల్ల ప్రభుత్వ భూములు అన్యాక్రాంతమయ్యాయని మైనింగ్ మాఫియా వల్ల కొండలు గుట్టలు మాయం అయ్యాయని ఆఖరికి పోలవరం పుష్కర కాలువలను కూడా వదలకుండా దోచుకున్నారని దానికి నిదర్శనం జగ్గంపేట నియోజకవర్గంలో సాక్షాత్తు ఒక పారిశ్రామికవేత్త నేను ఎమ్మెల్యే బినామీని అని వీడియోలు కూడా విడుదల చేయటం చాలా



దుర్మార్గమని అన్నారు. దళిత వర్గాలను టార్గెట్ చేస్తూ జగన్ రెడ్డి డాక్టర్ సుధాకర్ దగ్గర నుంచి నిన్న జరిగిన డాక్టర్ అచ్చన్న హత్య వరకు ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తే హత్యలు చేయించే పరిస్థితిలో ఈ ప్రభుత్వం ఉందని పేర్కొన్నారు. రాష్ట్రంలో మహిళలపై మానభంగాలు దాడులు విపరీతంగా పెరిగిపోయాయని ఆందోళన వ్యక్తపరిచారు. ఈ కార్యక్రమంలో మండల టిడిపి అధ్యక్షులు మారిశెట్టి భద్రం, రాష్ట్ర వాణిజ్య విభాగం అధికార ప్రతినిధి కొత్త కొండబాబు, బూత్ ఇన్చార్జి ఇ పుర్ల సురేష్ కమ్మెల దుర్గాప్రసాద్, కొల్లు రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# కొనుగోలు వద్ద కేంద్రాన్ని పరిశీలించిన బిజెపి నాయకులు

**ఆర్మూర్, మే 01 (యదార్థవాది)** భారతీయ జనతా పార్టీ ఆర్మూర్ పట్టణ శాఖ అధ్యక్షులు జెస్సు అనిల్ కుమార్ ఆధ్వర్యంలో వడ్ల కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించడం జరిగింది.ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి జీవీ నరసింహారెడ్డి, జిల్లా కిషన్ మోర్చా అధ్యక్షులు నూతుల శ్రీనివాస్ రెడ్డి, ఆర్మూర్ అసెంబ్లీ కన్వీనర్ పాలెపు రాజు మాట్లాడుతూ మేడే కార్మిక దినోత్సవం సందర్భంగా కార్మికులకు, కర్షకులకు శుభాకాంక్షలు తెలియజేస్తూ వడ్ల కొనుగోలు కేంద్రంలో ఉన్నటువంటి వడ్లను పరిశీలించి అక్కడ రైతులు పడుతున్నటువంటి కష్టాలను తెలుసుకొని రైతులు గత 15 రోజుల క్రితం నుంచి ఈ యొక్క అకాల వర్షాల వల్ల వడ్లు పొలంలో రాలిపోతున్న మరియు ఏదైతే వడ్ల కోతలు జరిగి కొనుగోలు కేంద్రాలకు వచ్చినటువంటి వడ్లు సైతం సరైన సమయంలో తూకం చేయకపోవడం వల్ల కూడా రైతులు తీవ్రంగా నష్టపోవడం జరుగుతున్నది. ఈ అకాల వర్షం వల్ల ఆ వడ్లు కాస్త తడిసి నీళ్ల పాలవుతున్నది. ఏదైతే కొనుగోలు కేంద్రాలు ప్రారంభించి వడ్లను త్వర త్వరగా కొనాలని చెప్పేసి రైతులు మొత్తుకుంటున్న ఇప్పటివరకు ఈ అధికార పార్టీ బీఆర్ఎస్ పార్టీ బేఖాతరు చేయడం జరుగుతుంది. వడ్లు కోతలు జరిగి కొనుగోలు కేంద్రానికి వచ్చి వారం రోజులు అవుతున్న మాయిచ్చర్ వచ్చిన వడ్లను కూడా తూకం వేయకుండా రైతులను ఇబ్బంది పెడుతున్నటువంటి ఈ ప్రభుత్వం వెంటనే గద్దె దిగాలని రైతులు నిరసన చేయడం జరుగుతున్నది. రైతులు అకాల వర్షాలకు ధాన్యం నాని ఇక్కట్లు పడతా ఉంటే, అధికార పార్టీకి సంబంధించినటువంటి బిఆర్ఎస్ నాయకులు కెసిఆర్ కు బానిసలుగా కాళ్లు మొక్కడానికి తప్ప దేనికి పనికి రారని రైతుల కష్టాలు, కన్నీళ్లు వీళ్లకు అవసరం లేదని స్పష్టంగా తెలుస్తుంది. రైతుల ఓట్లు దండుకొని అధికారంలోకి వచ్చి వారు ఇబ్బందుల్లో ఉన్నప్పుడు మాత్రం వారిని పట్టించుకోకపోవడం ఈ



ప్రభుత్వం ఎంత మూర?త్వంగా ఉందో అర్థమవుతుందని. రోమన్ నగరం కాలుతా ఉంటే రోమన్ రాజు పిడేలు వాయించినట్లుగా కెసిఆర్ వ్యవహార శైలి ఉందని. జిల్లా కలెక్టర్ ఎక్కడ కూడా తరుగు పేరిట రైతులకు ఇబ్బంది పెట్టకూడదని చెప్పినప్పటికిని తరుగు పేరిట రైతులకు ఇబ్బంది పెడతా ఉన్నారని. అలాంటి దగ్గర రైతులు వీడియో తీసి, లేదంటే బిజెపి కార్యకర్తలకు తెలియజేస్తే ఆ చోటికి వచ్చి నిలదీస్తామని. కావున వెంటనే రైతులు కోసినటువంటి వడ్లను, తడిసిన ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేసి వారికి నష్టపరిహారం ప్రకటించాల్సిందిగా భారతీయ జనతా పార్టీ ఈ సందర్భంగా డిమాండ్ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆర్మూర్ మండల అధ్యక్షులు రోహిత్ రెడ్డి, బిజెపి ఆర్మూర్ పట్టణ ఉపాధ్యక్షులు పల్లె శ్రీనివాస్, బిజెపి ఆర్మూర్ పట్టణ కార్యదర్శులు పులి యుగంధర్, గూగులోత్ తిరుపతి నాయక్, బిజెపి ఆర్మూర్ పట్టణ సంయుక్త కార్యదర్శులు తోపారం శ్రీకాంత్, తోపారం పోశెట్టి, కిసాన్ మోర్చ ఆర్మూర్ పట్టణ అధ్యక్షులు శేషగిరి లింగం, ప్రధాన కార్యదర్శి దొడ్లే నారాయణ, ఉపాధ్యక్షులు బ్రాహ్మణపల్లి సంజీవ్ తదితరులు పాల్గొన్నారు.

# హక్కులను కాలరాస్తున్న బిజెపి

**సిపిఎం పార్టీ మండల కార్యదర్శి రాజు**

**మదనాపురం, మే 1 (యదార్థవాది)** కేంద్ర ప్రభుత్వం కార్మికుల హక్కులను కాల రాస్తుందని సీపీఎం మండల కార్యదర్శి రాజు అన్నారు. మదనాపురం మండల కేంద్రంతో పాటు అజ్జకొల్లు, రామన్ పాడు, కొన్నూరు, గ్రామాలలో మేడే సందర్భంగా జెండాలు ఎగరవేశారు .ఈ సందర్భంగా రాజు మాట్లాడుతూ ప్రపంచ వ్యాప్తంగా మేడే ఉత్సవాలను జరుపుకుంటున్న వారందరికి శుభాకాంక్షలు తెలిపారు.కేంద్రంలో ఉన్న నరేంద్ర మోడీ బిజెపి ప్రభుత్వం 36 లేబర్ చట్టాలను నాలుగు కోడ్ లుగా తీసుకొచ్చి కార్మికుల యొక్క ప్రాథమిక హక్కులను హరించి వేస్తుందని, కనీస వేతన చట్టాన్ని తుంగలో తొక్కిందన్నారు.సుప్రీంకోర్టు ఇచ్చినటువంటి కనీస వేతన చట్టం ప్రతి కార్మికుడికి నెలవారి వేతనం 26 వేలు ఉండాలని సుప్రీంకోర్టు చెబితే ఎక్కడ కూడా అమలు చేయడం లేదని వెల్లడించారు. చాలీచాలని వేతనాలతో జీవనం కొనసాగిస్తున్నారని, హమాలీ కార్మికులకు రోజు కూలి రెండు, మూడు వందలు మాత్రమే వస్తుందని ఉపాధి కూలీలకు 100,150 మాత్రమే వస్తుందన్నారు . అలాంటి వేతనాలతో కుటుంబాలను ఎలా పోషించు కోవాలని



ప్రభుత్వాన్ని ప్రశ్నించారు.ఢిల్లీ రైతాంగ ఉద్యమ స్ఫూర్తితో కార్మికులంతా ఏకతాటి పైకొచ్చి వాళ్ళ హక్కులను కాపాడుకోవాలని కార్మికులకు పిలుపునిచ్చారు. ఈ మేడే కార్యక్రమాలలో మదనాపురం సర్పంచ్ రామ్ నారాయణ కాంగ్రెస్ పార్టీ నాయకులు జగదీష్ బాలస్వామి సిపిఎం పార్టీ నాయకులు వెంకట్ రాములు విష్ణు, వెంకటేష్ చెన్నయ్య, అజయ్, హమాలి సంఘం నాయకులు నాగరాజు గోపాల్ తిరుపతి రమేష్ ,సవరన్న, అజ్జకొల్లు గ్రామ హమాలీ కార్మికులు, మదనాపురం బజార్ హమాలీలు కార్మికులు పాల్గొన్నారు.

ప్రయోజనాలు కల్పిస్తోందని ఎమ్మెల్యే తెలియచేశారు. అలాగే గోల్నాకలో ఉన్న అడ్డా కార్మికులు షెడ్డు లేకపోవడం వలన ఇబ్బందులు పడుతున్నారని, కావున త్వరలోనే షెడ్డు నిర్మాణానికి కృషి చేస్తానని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ విజయ్ కుమార్ గౌడ్, బీసీ కమిషన్ సభ్యుడు కిషోర్ గౌడ్, బి ఆర్ టి యు ప్రెసిడెంట్ నిరంజన్, ప్రధాన కార్యదర్శి రామకృష్ణ, పులిజాల గెలవయ్య పెద్ద సంఖ్యలో కార్మికులు పాల్గొన్నారు.

## ప్రైవేట్ విద్యాసంస్థల.. డ్రైవర్స్ అండ్ క్లీనర్స్ మేడే వేడుకలు



**వరంగల్, మే 1(యదార్థవాది)** కార్మిక దినోత్సవం సందర్భంగా వరంగల్ నగరంలోని శంభునిపేట సెంటర్ లో తెలంగాణ ఓరుగల్లు ప్రైవేట్ విద్యాసంస్థల బస్ డ్రైవర్స్ అండ్ క్లీనర్స్ యూనియన్ వరంగల్ తూర్పు నియోజకవర్గం ఇంచార్జ్ పూజారి హరిప్రసాద్ ఆధ్వర్యంలో మేడే జెండా ఆవిష్కరణ వరంగల్ ఎమ్మెల్యే నన్నపనేని నరేందర్ హాజరై జెండా ఎగురవేశారు. ఈ కార్యక్రమంలో యూనియన్ ఉమ్మడి జిల్లా అధ్యక్షులు దొడ్డిపాటి సారయ్య ప్రధాన కార్యదర్శి బండి భాస్కర్ ఉపాధ్యక్షులు పాకాల చొక్కా రావు కార్యదర్శులు ఆర్గనైజర్స్ మిల్కూరు బెనర్జీ భాష బోయిన అశోక్ బిక్షపతి రమేష్ సమ్మయ్య రాజ్ కుమార్ రాజు నరేష్ గౌడ్ సురేష్ గౌస్ పాషా సదానందం సాయి చిరంజీవి సన్నీ 41 డివిజన్ నాయకులు పోశాల స్వామి రమేష్ బాబు పాల్గొని మేడే శుభాకాంక్షలు తెలియజేశారు.

## స్పోకెన్ ఇంగ్లీష్ తరగతులు

**ప్రారంభించిన ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డి**



**బచ్చన్నపేట, మే 1 (యదార్థవాది):** తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ (టిఎస్ యుటిఎఫ్), పూలే అధ్యయన వేదికల ఆధ్వర్యంలో బచ్చన్నపేటలో నిర్వహిస్తోన్న 'ఉచిత స్పోకెన్ ఇంగ్లీష్ తరగతుల'ను ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేటి ప్రపంచీకరణ యుగంలో ఇంగ్లీషులో మాట్లాడడం వచ్చిన వారికి ఉద్యోగ ఉపాధి అవకాశాలు మెరుగుపడతాయని, ఈ అవకాశం పిల్లలందరూ సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. మారుమూల గ్రామీణ పేద విద్యార్థులకు ఉచితంగా ఇంగ్లీష్ నేర్పడం అభినంద నీయమని, నిర్వాహకులను ఆయన అభినందించారు. ఈ కార్యక్రమంలో జడ్పీ వైస్ చైర్ పర్సన్ గిరబోయిన భాగ్యలక్ష్మి అంజయ్య, టీఎస్ యుటిఎఫ్ జనగామ జిల్లా ప్రధాన కార్యదర్శి ఆకుల శ్రీనివాస రావు, జిల్లా కార్యదర్శి ఎం.వెంకటేష్, సర్పంచులు వడ్డేపల్లి. మల్లారెడ్డి టి.భవాని ఎస్ఎంసి చైర్మన్ బాపురెడ్డి, టీఎస్ యుటిఎఫ్ మండల అధ్యక్షులు మాడిశెట్టి కృష్ణమూర్తి, జి.కనకయ్య, రషీద్, బి.శ్రీధర్, పి.త్రివిక్రమరావు తదితరులు పాల్గొన్నారు.

## పూడికతీత.. పనులను పరిశీలించిన కార్పొరేటర్



**ఈస్ట్ ఆనంద్ బాగ్, మే 1 (యదార్థవాది)** మల్కాజ్గిరి నియోజకవర్గ పరిధిలోని ఈస్ట్ ఆనంద్ బాగ్ డివిజన్ పరిధిలో సత్య రాఘవేంద్ర కాలనీ సత్తిరెడ్డి నగర్ కాలనీలో స్థానిక డివిజన్ కార్పొరేటర్ వై. ప్రేమ్ కుమార్ డీసిల్టింగ్ పనులను అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ నాళాలలో పేరుకు పోయిన చెత్తను శుభ్రపరచాలని అధికారులను ఆదేశించారు. డ్యామేజ్ అయిన పైపులను తొలగించి కొత్త పైపులను వేయాలని ఆయన తెలిపారు. కార్యక్రమంలో ఏఈ శ్రీకాంత్, జలమండలి మేనేజర్ వేణుగోపాల్ నాయుడు, వర్క్ ఇన్స్పెక్టర్ రజనీకాంత్ నాయకులు బాబు, సత్యనారాయణ, సంపత్ రావు, కిషోర్ ,కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

## వినాయక ఆలయంలో.. కుంభాభిషేకం మహోత్సవం

**స్వామివారిని దర్శించుకున్న టీడీపీ ఇన్చార్జ్ పులివర్తి నాని**



**పాకాల, మే 1 (యదార్థవాది)** చంద్రగిరి నియోజకవర్గం పాకాల మండలం దామల చెరువు పంచాయితీ కొమ్మేపల్లి గ్రామంలో నూతనంగా నిర్మించిన వినాయక స్వామివారి ఆలయంలో సోమవారం కుంభాభిషేకం మహోత్సవం అత్యంత వైభవంగా సాగింది.ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ చిత్తూరు జిల్లా పార్లమెంటరీ అధ్యక్షుడు,చంద్రగిరి నియోజకవర్గ ఇన్చార్జ్ పులివర్తి నాని పాల్గొన్నారు. ఆలయ అర్చకులు ఆయనకు పూర్ణకుంభంతో స్వాగతం పలికి దర్శన ఏర్పాట్లు చేశారు.అంతకు ముసుపు కుంభాభిషేకం క్రతువును ఆగమ పండితులు వేదోక్తంగా నిర్వహించారు.ఉదయం ఆరు గంటలకు చతుర్థకాల పూజ,హెూమం, మహా పూర్ణాహుతి కలశోద్వాసన నిర్వహించారు.ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు భక్తులు పాల్గొన్నారు.

